# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 201 మంగళవారం 11-06-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

### తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# జోష్‌లో తెలంగాణ బీజేపీ..

**హైదరాబాద్:** తెలంగాణ బీజేపీకి..కేంద్రంలో ప్రమోషన్ లభించింది. కేబినెట్‌లో బెర్త్‌ల సంఖ్య డబుల్ అయింది. మరి మోదీ 3.0టీమ్‌లో చోటు దక్కించుకున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కలిసొచ్చిన అంశాలేంటి..? కేబినెట్ రేసులో వెనుకబడ్డ ఈటల, డీకే.అరుణలకు పార్టీ ఎలాంటి అవకాశాలు ఇవ్వనుంది..? రాష్ట్ర పార్టీ పగ్గాలు అందుకునేది ఎవరు?తెలంగాణలో 8 లోక్‌సభ స్థానాలు సాధించి మంచి జోష్‌లో ఉంది.. బీజేపీ. రాష్ట్రం నుంచి గతంలో ఒకరికే కేబినెట్ బెర్త్ లభించగా ఈ సారి ఇద్దరికి అవకాశం లభించింది. సికింద్రాబాద్‌నుంచి రెండోసారి ఎంపీగా విజయం సాధించిన కిషన్‌రెడ్డి..మోదీ కేబినెట్‌లో మరోసారి బెర్త్ దక్కించుకున్నారు. 2019లో తొలిసారి ఎంపీగా గెలిచి హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కిషన్‌రెడ్డి.. ఆ తర్వాత ప్రమోషన్ దక్కించుకుని పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు మరోసారి కిషన్‌రెడ్డికి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కడంపై ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి ఒకరే ప్రాతినిధ్యం వహించగా..ఈ సారి బండి సంజయ్ కూడా జత కలిశారు.

కరీంనగర్ ఎంపీగా 2019లో విజయం సాధించిన బండి సంజయ్..ఆ తర్వాత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తనదైన దూకుడును చూపించారు. రాష్ట్రంలో పార్టీ విస్తరణకు బండి సంజయ్ దూకుడే కారణమన్న అభిప్రాయం కార్యకర్తల్లో ఉంది. ప్రస్తుతం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి..రెండోసారి ఎంపీగా గెలిచి మోదీ టీమ్‌లో చేరిపోయారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి పలుమార్లు ప్రధాని మోదీతో శభాష్ అనిపించుకున్న సంజయ్.. పార్టీ కోసం చేసిన సేవలు, చిన్నప్పటి నుంచి ఆర్ఎస్ఎస్ నుంచి పార్టీకి విధేయత వంటి అంశాలు కలిసివచ్చాయి. బండి సంజయ్‌కు కేంద్రమంత్రిగా అవకాశం లభించడంతో కరీంనగర్‌లో కుటుంబ సభ్యులు, అభిమానులు సంబరాలు జరుపుకుంటున్నారు. తెలంగాణ బీజేపీలో దూకుడుగా వ్యవహరించే బండి సంజయ్‌తో పాటు సంయమనంతో వ్యవహరించే కిషన్‌రెడ్డికి కూడా అవకాశ కల్పించి రాష్ట్రంలో పార్టీని బ్యాలన్స్ చేసే ప్రయత్నం చేసింది బీజేపీ అధిష్ఠానం.తెలంగాణలో గతంతో పోలిస్తే రెట్టింపు సీట్లు సాధించిన బీజేపీలో ఈ సారి కేబినెట్ బెర్త్ కోసం కూడా గట్టిపోటీ నెలకుంది. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఈటల రాజేందర్, డీకే అరుణ కూడా కేంద్రమంత్రిపదవిపై ఆశలు పెట్టుకున్నారు. అయితే మరోసారి కిషన్‌రెడ్డిని కేంద్రమంత్రిగా కంటిన్యూ చేయడంతో పాటు బండి సంజయ్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడంపై హైకమాండ్ గట్టి కసరత్తే చేసింది. పార్టీకి తొలినుంచి విధేయులుగా ఉండడంతో పాటు రాష్ట్రంలో పార్టీ విస్తరణకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కారణమయ్యారని బీజేపీ అధిష్ఠానం భావించింది. గత కేబినెట్‌లో మినిస్టర్‌గా పని చేయడంతో పాటు ఇప్పటికే నాలుగు సార్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలు అందించడం, కరోనా టైమ్‌లో కేంద్రమంత్రిగా ఢిల్లీ కేంద్రంగా కంట్రోల్ రూంలో కీలక బాధ్యతలు నిర్వర్తించడం, అధిష్టానానికి నమ్మిన బంటుగా ఉండటం కిషన్ రెడ్డికి కలిసి వచ్చిన అంశాలుగా భావిస్తున్నారు.

**ఈటల వైపే..** ఇతర పార్టీల నుంచి ఇటీవలే బీజేపీలో చేరడం ఈటల రాజేందర్, డీకే అరుణలకు మైనస్ అయినట్టు తెలుస్తోంది. అయితే సీనియర్ అండ్ వాల్యూబుల్ నేతలుగా ఉన్న వీరిద్దరికి పార్టీ ఎలాంటి అవకాశం ఇస్తుందోనన్న ఆసక్తి ఇప్పుడు ఏర్పడింది. వీరిలో ఒకరికి బీజేపీ రాష్ట్ర బాధ్యతలను అప్పగించే అవకాశాలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈటల రాజేందర్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పజెప్పి లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్లే యోచనలో ఢిల్లీ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై రేపు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఈటల రాజేందర్ కు పార్టీ అధిష్టానం నుంచి కూడా సమాచారం అందినట్లు తెలుస్తోంది. మరి డీకే అరుణకు ఎలాంటి అవకాశం ఇస్తారన్న చర్చ ప్రస్తుతం పార్టీలో జరుగుతోంది. జాతీయ స్థాయిలో ఇప్పటికే ఉపాధ్యక్షురాలిగా ఉన్న అరుణకు మరోసారి పార్టీలోనే ప్రమోషన్ ఇస్తారా లేక మరో పదవి ఆఫర్ చేస్తారా అన్న ఆసక్తి పార్టీలో నెలకుంది.ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ అంచనాలకు తగ్గట్లే పర్‌ఫామ్ చేసింది. డబుల్ డిజిట్ సీట్లు టార్గెట్‌గా బరిలోకి దిగిన రాష్ట్ర నాయకత్వం ఆ మేజిక్ సాధించలేకపోయినా.. గతంకంటే రెట్టింపు సీట్లు గెలిచి రాష్ట్రంలో ప్రత్యామ్నాయశక్తిగా నిరూపించుకుంది. గతంలో ఒక అసెంబ్లీ స్థానంతో పాటు నాలుగు ఎంపీ సీట్లు గెలుచుకున్న బీజేపీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ స్థానాలతో పాటు.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అధికారపార్టీతో సరిసమానంగా 8 ఎంపీ సీట్లు గెలిచింది. దీంతో తాము కాంగ్రెస్‌కి ప్రత్యామ్నాయ శక్తిగా నిలిచామని, ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పగ్గాలు తమ చేతికొస్తాయన్న ధీమా బీజేపీలో కనిపిస్తోంది.రాష్ట్రంలో ప్రతి ఎన్నికకు ఓట్లు, సీట్లు పెంచుకుంటున్న బీజేపీ.. డబుల్ డిజిట్ కాకపోయినా గతకంటే డబుల్ ఎంపీ సీట్లలో విజయబావుటా ఎగురవేసింది. 8 ఎంపీ స్థానాలతో అధికార కాంగ్రెస్ పార్టీకి దీటైన పోటీ ఇచ్చింది. ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగాం.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పగ్గాలు చేపడతామన్న ధీమాతో వ్యూహాలకు పదునుపెడుతోంది కాషాయ పార్టీ. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం సాధించేందుకు ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని బీజేపీ నాయకత్వం ప్లాన్ చేస్తోంది. బీజేపీ అగ్ర నాయకత్వం కూడా తెలంగాణపై గట్టిగా ఫోకస్ పెట్టడంతో ఈ సారి రెండు కేబినెట్ బెర్త్‌లు కేటాయించింది. దీంతో తెలంగాణలో అధికారమే తరువాయి అంటూ 2028ను టార్గెట్‌గా పెట్టుకుంది. మరోవైపు పెరిగిన సీట్లతో పాటు ఓట్ల శాతం కమలం శ్రేణుల్లో జోష్ నింపింది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరవేస్తామని ఇప్పటినుంచే ధీమా వ్యక్తంచేస్తున్నారు కమలనాథులు..



# డీఎస్సీ ద్వారా త్వరలో టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

- వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- వందేమాతరం ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తోందని ప్రశంస
- రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలన్న రేవంత్ రెడ్డి
- పూర్తిస్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలని ఆదేశం

**హైదరాబాద్:** ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చు చేస్తోందన్న ముఖ్యమంత్రిడీఎస్సీ ద్వారా త్వరలో టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదో తరగతి ప్రభుత్వ పాఠశాలల టాపర్ విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్‌ను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఇప్పుడు సర్వీసుల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లలో 90 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివినట్లు సీఎం చెప్పారు. చాలా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, కేంద్రమంత్రులు కూడా పాఠశాలల్లోనే చదివారన్నారు. గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయన్నారు. ఒక్కో విద్యార్థి మీద ప్రభుత్వం రూ.80వేలు ఖర్చు చేస్తోందన్నారు.కటాఫ్ డేట్ విషయంలో



సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచనరైతు రుణమాఫీకి విధివిధానాలు

మిగతా 2లో

# పాత వారికే కీలక శాఖలు









న్యూఢిల్లీ : ఇప్పుడు కొలువు దీరిన మోడీ మూడవ మంత్రిమండలి శాఖల కేటాయింపులలో ప్ర ధాన మంత్రిత్వశాఖల్లో ఎటువంటి మార్పులే దు. బిజెపి నాయకత్వ మోడీ ప్రభుత్వ పాలసీ కొనసాగింపు క్రమంలో వీటిని మార్చలేదని వెల్లడైంది. ఇక మిత్రపక్షాలకు సరైన పదవులతో వా రిలో ప్రోత్సాహాన్ని కల్పించారు. ప్రాంతీయ స మతూకానికి ప్రాధాన్యత ఇచ్చారని కేబినెట్ శా ఖల స్వరూపాన్ని బట్టి వెల్లడైంది. మంత్రిమండలిలో అత్యంత కీలకమైన నాలుగు మంత్రిత్వశాఖలను ఇంతకు ముందటి ప్రముఖ నేతలకే కట్టబెట్టారు. వీటిలో హోం మంత్రిగా ఇంతకు ముందటిలాగానే అమిత్ షా కొనసాగుతారు. రక్షణ మంత్రిగా రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి గా జైశంకర్, అత్యంత కీలకమైన ఆర్థిక మం త్రిగా నిర్మలా సీతారామన్ పదవులు భద్రమయ్యాయి. కాగా ప్రధాని నరేంద్ర మోడీ పర్సన ల్ మంత్రిత్వశాఖ, ప్రజా సమస్యల , పెన్షన్లశాఖతో పాటు అణు ఇంధన, అంతరిక్షవిభాగ శా ఖలను కూడా పర్యవేక్షిస్తారు. ఇక నితిన్ గడ్కరీకి కూడా మునుపటి రహదారులు, రవాణా, హైవేల మంత్రిత్వశాఖ తిరిగి కట్టబెట్టారు. ఆయ న పరిధిలో ఇద్దరు సహాయ మంత్రులు ఉంటారు. వీరు అజయ్ తంతా, హర్ష్ మల్హోత్రా. 67 సంవత్సరాల నితిన్ గడ్కరీ ఈ శాఖలలో సుదీర్ఘకాలం నుంచి మంత్రిగా పనిచేస్తున్న అనుభవం తో ఉన్నారు. కాగా ఆయన హయాంలో ఇపపటికే పలు విస్తారిత రహదారుల నిర్మాణ పనులు ఇప్పుడు సాగుతున్నాయి. గడిచిన పది సంవత్సరాలలో దేశంలో అదనంగా 54,858 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులను నిర్మించిన ఘనత, కొన్ని ప్రాంతాలలో అత్యాధునిక సాంకేతికత గల రోడ్ల నిర్మాణాలు చేపట్టిన అనుభవం ఉంది. ఆర్థిక మంత్రిత్వశాఖ మోడీ తలపెట్టిన సుసంపన్న భారత్ నిర్మాణ క్రమంలో కీలకమైనది. ఈ క్రమంలో ఇంతకు ముందటి చర్యల్లో జాప్యం జరగకుండా చూసుకునేందుకు తిరిగి నిర్మలా సీతారామన్‌కే ఈ బాధ్యతలు అప్పగించారు. పియూష్ గోయల్ తిరిగి తమ వాణిజ్య శాఖనే నిలబెట్టుకున్నారు. మోడీ తొలి కేబినెట్‌లో ఉన్న జెపి నడ్డాను ఇప్పుడున్న బిజెపి అధ్యక్ష స్థానం నుంచి తప్పించి కేబినెట్‌లోకి తీసుకుని ఆయన ఇంతకు ముందు నిర్వర్తించిన ఆరోగ్య మంత్రిత్వ శాఖను అప్పగించారు. దీనికి తోడుగా ఆయన రసాయనాలు, ఎరువుల విభాగం కూడా కట్టబెట్టారు. ఇక రైల్వే, సమాచార ప్రసారాల మంత్రిత్వశాఖ బాధ్యతలను అశ్విని వైష్ణవ్‌కు అప్పగించారు.

ఇంతవరకూ పౌర విమానయాన మంత్రిగా ఉన్న జ్యోతిరాదిత్య సింధియాకు టెలికం మంత్రిత్వశాఖ ఇచ్చారు. కాగా కేబినెట్‌లో అత్యంత యువప్రాయపు మంత్రి అయిన టిడిపికి చెందిన కె రామ్మోహన నాయుడుకు పౌర విమానయాన శాఖ ఇచ్చారు.

**ఇద్దరు మాజీ సిఎంలకు కీలక శాఖలు**

**శివరాజ్‌కు వ్యవసాయం, ఖట్టర్‌కు విద్యుత్**

ఇప్పుడు కేబినెట్‌లోకి తీసుకున్న ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లకు అత్యంత కీలకమైన మంత్రిత్వశాఖలను

మిగతా 2లో

## ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా మోడీ సర్కార్ అడుగులు..

# 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి నిర్ణయం..



**న్యూఢిల్లీ :** కేంద్రంలో కొత్తగా ఏర్పాటైన ప్రధాని నరేం ద్ర దామోదర్‌దాస్ మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం రైతులకు శుభవార్త తెలిపింది. పిఎం కిసాన్ పథకం కింద 17వ వి డత రూ. 2వేల కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో ఈ పథకం కిం ద ఉన్న రైతుల బ్యాంకు ఖాతాలకు త్వరలోనే నిధులు జమ కానున్నాయి. దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యత లు స్వీకరించిన మోడీ సోమవారం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన లబ్ధిదారుల కు నిధుల విడుదలకు ఆమోదం తెలిపారు. తొలి సంతకం పిఎం కిసాన్ నిధుల విడుదలకు సంబంధించిన ఫైల్‌పైనే చేశారు. దీం తో ఈ పథకం కింద మొత్తం 9.3 కోట్ల రై తులకు లబ్ధి చేకూరనుంది.రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 'ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి' అనే పథకాన్ని తీసుకొచ్చింది. 2019 ఫిబ్రవరి లో ఈ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చిం ది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు పంట సా యంగా ఎకరానికి ఏటా 6 వేల రూపాయ లు అందిస్తోంది.ఈ 6 వేల రూపాయలను సంవత్సరానికి మూడు విడతలుగా నేరుగా రైతుల అకౌంట్స్‌లో జమ చేస్తూ వస్తోంది. ఏప్రిల్-జులై తొలి విడతగా, ఆగస్టు- నవంబర్ రెండో విడతగా, డిసెంబర్-మార్చి మూ డో విడతగా.. 2 వేల చొప్పున కేంద్రం ఈ ఆర్థిక సాయం అందిస్తోంది. కేంద్ర ప్రభు త్వం ఇప్పటి వరకు పీఎం కిసాన్ పథకం ద్వారా 16 సార్లు నిధులు విడుదల చేసిం ది. ఇప్పుడు 17వ విడత నిధులు విడుదల కావాల్సి ఉంది. మూడోసారి ప్రధానిగా బా ధ్యతలు స్వీకరించిన మోడీ..పిఎం కిసాన్ ఫైల్‌పైనే తొలి సంతకం పెట్టడంతో త్వరలోనే డబ్బులు అకౌంట్లలో జమ కానున్నా యి. కాగా ఫైల్‌పై

మిగతా 2లో


# నా పాత్రేంటో పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుంది:ఈటల



భారతీయ జనతా పార్టీ (బిజెపి)లో తన పాత్రను పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గం ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. పార్టీలో తన పాత్రను తాను నిర్ణయించలేనని, అది తన చేతిలో ఏమీ లేదని పేర్కొన్నారు. ఏఏ సభ్యులకు ఏఏ బాధ్యతలు అప్పగించాలన్నది అధిష్ఠానం నిర్ణయిస్తుందని అన్నారు. ఆయన సోమవారం కేంద్రమంత్రి అమిత్ షాను ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష బాధ్యతలు తనకు అప్పగించనున్నారని పెద్ద ఎత్తున జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. తాను ఏ పదవినీ అడగలేదని, పార్టీ ఆలోచించి ఏ నిర్ణయం తీసుకుంటే దానిని శిరసావహిస్తానని అన్నారు. ప్రతి ఎంపీ క్యాబినెట్ మంత్రి కాలేరని, తాను కూడా దాని గురించి ఏమీ ఆశించలేదని స్పష్టం

# మణిపూర్ సీఎం సెక్యూరిటీ కాన్వాయ్‌పై మిలిటెంట్ల దాడి!

- కంగ్‌పోక్‌పి జిల్లాలో సోమవారం ఉదయం ఘటన
- దాడిలో సెక్యూరిటీ సిబ్బంది ఒకరికి గాయాలు
- ఇటీవల హింస చోటుచేసుకున్న జిరిబమ్‌కు కాన్వాయ్ వెళ్తున్న సమయంలో దాడి



మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ సెక్యూరిటీ కాన్వాయ్‌పై అనుమానిత మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. కంగ్‌పోక్‌పి జిల్లాలో సోమవారం ఉదయం ఈ దాడి జరిగింది. దాడిలో సెక్యూరిటీ సిబ్బంది ఒకరు గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. ఇటీవల హింస చోటుచేసుకున్న జిరిబమ్ జిల్లాకు రేపు ముఖ్యమంత్రి వెళ్ళాల్సి వుంది. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం కాన్వాయ్ వెళ్తున్న సమయంలో దాడి జరిగినట్లు తెలిపారు. రక్షణ దళాలపై మిలిటెంట్లు పలుమార్లు కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఆ దాడిని తిప్పికొట్టాయి. జాతీయ రహదారి 53పై ఉన్న కొట్లెన్ గ్రామం వద్ద ప్రస్తుతం ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం. ఎదురుకాల్పుల్లో బుల్లెట్ల గాయాల వల్ల ఒక జవాన్ గాయపడ్డారు. సీఎం బీరేన్ సింగ్ ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు. ఆయన ఇంకా ఇంఫాల్‌కు చేరుకోవాల్సి ఉంది. జిరిబమ్‌కు ఆయన వెళ్లనున్నారు. శనివారం రోజున మిలిటెంట్లు రెండు పోలీసు ఔట్‌పోస్టులు, ఓ ఫారెస్ట్ బీట్ ఆఫీసు, 70 ఇళ్లకు నిప్పు పెట్టారు. దీంతో వందలాది మంది ప్రజలు ఆ ప్రాంతం నుంచి తరలిపోయారు. కాగా, ఈ నెల 6న గుర్తుతెలియని దుండగులు స్థానికంగా ఉండే ఓ వ్యక్తిని అతి కిరాతంగా హతమార్చడంతో జిరిబమ్‌లో గత కొన్ని రోజులుగా అశాంతి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి సందర్శించాలని అనుకున్నారు. ఈ క్రమంలో ఈ ఘటన చోటు చేసుకోవడం కలకలం సృష్టిస్తోంది.

# డీఎస్సీ ద్వారా త్వరలో టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

ఖరారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పంట రుణమాఫీపై అధికారులతో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రుణమాఫీపై చర్చించారు. రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆగస్ట్ 15లోగా రుణమాఫీ జరగాలన్నారు. పూర్తిస్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలన్నారు.కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా పీఏసీఎస్ నుంచి కూడా పంట రుణం తీసుకున్న రైతుల వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడానికి పూర్తిస్థాయి వివరాలతో పాటు అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించాలని ఆదేశించారు. పంద్రాగస్ట్ నాటికి రైతు రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు.:దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు, తాను ప్రభుత్వ బడుల్లోనే చదివామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో విద్య, వ్యవసాయ కమిషన్‌లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నామని సిఎం రేవంత్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రవీంద్రభారతిలో సోమవారం వందేమాత రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం పదోతరగతిలో 10/10 సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సిఎం రేవంత్ పురస్కారాలను ప్రదానం చేశారు.

ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను వి ద్యార్థు లు నెరవేర్చాలన్నారు. ప్రైవేటు స్కూళ్లలో చదివి రాణిస్తే గొప్ప కాదని, ప్రభుత్వ స్కూల్స్ లో చదివి రాణిస్తే గొప్ప అని ఆయన అన్నారు. 90 శాతం ఐఏఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు ప్రభుత్వ బడుల్లో చదువుకున్నవారేనని సిఎం రేవంత్ చెప్పారు.ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామని సిఎం చెప్పారు.

రెసిడెన్షియల్ స్కూల్ ద్వారా తల్లిదండ్రులకు, పిల్లల సంబంధాలు బలహీన పడుతున్నాయని ఒక స్టడీ రిపోర్ట్ వచ్చిందన్నారు. 2024, జూన్ 9వ తేదీ నుంచి ప్రారంభమైన జయశంకర్ బడి బాట కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుందని రేవంత్ పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వాహణ మహిళా సంఘాలకే ఇచ్చామన్నారు. విద్యకు కేటాయించే నిధుల్లో ఎక్కువ శాతం జీతాలకే అవుతోందన్నారు. విద్యపై చేసేది ఖర్చు కాదని అది, పెట్టుబడని ఆయన తెలిపారు. విద్యపై నిరంతరం పర్యవేక్షించేందుకు ఓ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని సిఎం పేర్కొన్నారు. గత పాలనలో ప్రభుత్వ బడులు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని విద్యార్థులు లేరన్న నేపంతో బడులను మూసేశారని ఆయన తెలిపారు. ప్రైవేటు స్కూల్స్‌కు పంపిస్తే ప్రజలు అప్పుల పాలవుతారని ఆయన చెప్పారు. గ్రామాల్లోని ప్రభుత్వ స్కూళ్లపై నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్ లో తీవ్ర నష్టం జరుగుతుందని సిఎం రేవంత్ అన్నారు.%ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదని, వందేమాతరం ఫౌండేషన్ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించి తమ బాధ్యతను గుర్తు చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం ప్రభుత్వానికి గర్వకారణమని సిఎం రేవంత్ పేర్కొన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీపడటం తమ గౌరవాన్ని మరింత పెంచిందన్నారు. విద్యార్థిని విద్యార్థులకు తన హృదయపూర్వక అభినందనలు ఆయన తెలిపారు. విద్యార్థులు రావడం లేదని సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేదన్నారు. మౌలిక వసతులపై దృష్టి కేంద్రీకరించకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. కానీ, సింగిల్ టీచర్ పాఠశాలలను మూసేయొద్దని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి గ్రామం, ప్రతి తండాకు విద్యను అందించేలా ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. శిథిలావస్థకు చేరిన అన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించామని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామని, గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించామని సిఎం రేవంత్ పేర్కొన్నారు. గ్రామాల్లో ఉండే పాఠశాలలపై నిర్లక్ష్యం వహించొద్దని సిఎం సూచించారు. విద్యపై పెట్టే పెట్టుబడి మన సమాజానికి లాభాన్ని చేకూరుస్తుందన్నారు. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవని, ఎవరైనా సలహాలు ఇస్తే స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్ లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్ లో రాణించాలని ఆకాంక్షిస్తున్నానని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఉందని, ప్రజా పాలనపై నమ్మకం కలిగించేలా ముందుకెళతామని సిఎం రేవంత్ పేర్కొన్నారు.

# పాత వారికే కీలక శాఖలు

అప్పగించారు. మధ్యప్రదేశ్‌కు నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన అనుభవం ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ప్రధానమైన వ్యవసాయ మంత్రిత్వశాఖ బాధ్యతలు ఇచ్చారు. సంబంధిత రైతు సంక్షేమ , గ్రామీణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలను కూడా ఆయనే చూసుకుంటారు. దేశంలో సుదీర్ఘ రైతుల ఉద్యమం కొన్ని రాష్ట్రాలలో అనేక మలుపులు తిరుగుతున్న దశలో ఈ వ్యవసాయ , రైతాంగ సంక్షేమ శాఖలు అత్యంత కీలకమైనవి. మరో ప్రధానమైన రంగం విద్యుత్ , గృహ నిర్మాణాలు, పట్టణ ప్రాంత వ్యవహారాల శాఖలను హర్యానా దిగ్గజ నేత ఖట్టర్‌కు అప్పగించారు. ఆయనకు ఇద్దరు జూనియర్ మంత్రుల తోడ్పాటు ఉంటుంది. వీరిలో శ్రీపాద్ నాయక్‌కు ఇది రెండో పర్యాయం కాగా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన తోఖాన్ సాహూకు తొలిసారి మంత్రిగా ప్రవేశపెట్టారు.

**పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా రిజిజూ**

ఇప్పుడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖను కిరెన్ రిజిజుకు కట్టబెట్టారు. ఈ స్థానంలో ఇంతకు ముందు ప్రహ్లాద్ జోషి ఉన్నారు. గతంలో ఎర్త్ సైన్సెస్ , ఫుడ్ ప్రాసిసింగ్ మంత్రిగా ఉన్న రిజిజుకు ఇప్పుడు దక్కింది కూడా కీలకమైనదే. మార్పుల క్రమంలో ప్రహ్లాద్ జోషీని ఆహార, వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలకు మార్చారు. సిఆర్ పాటిల్‌ను జల్‌శక్తి మంత్రిత్వశాఖ మంత్రిగా తీసుకున్నారు. భూపేంద్ర యాదవ్‌కు పర్యావరణ మంత్రిత్వశాఖ ఇచ్చారు. గిరిరాజ్ సింగ్‌ను జౌళి శాఖకు మార్చారు. ఈ శాఖను ఇంతకు ముందు ఓడిన స్మృతి ఇరానీ చూశారు. ఇరానీనే ఇంతవరకూ చూసిన స్త్రీ శిశు సంక్షేమ శాఖను ఇప్పుడు అన్నపూర్ణ దేవి, మన్‌సుఖ్ మాండవీయకు కార్మిక, ఉపాధి కల్పన, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖను ఇచ్చారు.

**రవ్‌నీత్ సింగ్ బిట్టూ ఓడినా మంత్రి పదవి**

ఈసారి కేబినెట్‌లో పంజాబ్‌కు చెందిన రవ్‌నీత్ సింగ్ బిట్టూకు ఫుడ్ ప్రాసెసింగ్ సహాయక శాఖ ఇచ్చారు. బిట్టూ పంజాబ్ మాజీ సిఎం , 1995లో హతులైన బియాంగ్ సింగ్ మనవడు. ఈసారి ఎన్నికలలో జూనియర్ బిట్టూ జలంధర్ నుంచి పోటీ చేసి ఓడారు. అయితే మంత్రి పదవి ఇవ్వడంతో ఆయన ఆరు నెలల వ్యవధిలో ఎంపిగా ఎన్నిక కావల్సి ఉంటుంది. మిత్రపక్షాలలో హామ్ అధినేత , బీహార్ మాజీ సిఎం జితన్ రామ్ మాంజీ మధ్యతరహా సూక్ష్మ చిన్న తరహా సంస్థల మంత్రిత్వశాఖ కట్టబెట్టారు. హెచ్ కుమారస్వామి వ్యవసాయ మంత్రి కావాలనే కలలు కనగా ఆయనకు భారీ పరిశ్రమలు, స్టీల్ శాఖ అప్పగించారు. ఎల్‌జెపి యువ తేజం చిరాగ్ పాశ్వాన్‌కు ఫుడ్ ప్రాసిసింగ్ శాఖ అప్పగించారు.

**జితేంద్రసింగ్‌కు పలు కిషన్‌రెడ్డికి కీలక గనులు**

ఇక మూడోసారి మంత్రి అయిన డాక్టర్ జితేంద్ర సింగ్ జమ్మూ కశ్మీర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనకు బహుళశాఖలు ఇవ్వడంతో తీరికలేని మంత్రి కానున్నారు. సైన్స్ టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్, పర్సనల్ , ప్రజా సమస్యలు , పెన్షన్లు అణు ఇంధనం, స్పేస్ శాఖలలో ప్రధానికి తోడ్పాటు అందిస్తారు. ప్రత్యేకించి పిఎంఒ బాధ్యతలు కూడా తీసుకుంటారు. అర్జున్ రామ్ మేఘ్వాల్ న్యాయం చట్టం వ్యవహారాల శాఖ స్వతంత్ర మంత్రిగా ఉండటంతో పాటు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి బాధ్యతలు కూడా తీసుకుంటారు. ఈసారి మారిన మంత్రిత్వశాఖలలో తెలంగాణ మంత్రి జి కిషన్ రెడ్డికి అత్యంత కీలకమైన భూగర్భ గనుల మంత్రిత్వశాఖ ఇచ్చారు. ఇంతకు ముందు ఆయన అదనంగా నిర్వర్తించిన హోం శాఖ సహాయ మంత్రి బాధ్యతలను తెలంగాణకే చెందిన బండిసంజయ్‌కు అప్పగించారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా మోడీ సర్కార్ అడుగులు.. 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి నిర్ణయం..

సంతకం చేసిన అనంత రం మోడీ మాట్లాడుతూ, 'మాది కిసాన్ సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం. అంఫైల్ రైతు సంక్షేమానికి సంబంధించినది కావడం సముచితం. మున్ముందు రైతుల కోసం, వ్యవసాయ రంగం కోసం మరింతగా కృషి చేస్తూనే ఉండాలని అనుకుంటున్నాం' అని తెలియజేశారు. రైతుల ఆగ్రహం సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని గట్టిగా దెబ్బ తీసింది. బిజెపి అభ్యర్థులను గ్రామాల్లో ప్రచారం చేయకుండా నిరోధించడం ద్వారా ఆ పార్టీ పట్ల తమ అసంతృప్తిని పంజాబ్‌లో రైతులు వ్యక్తం చేశారు. తత్ఫలితంగా బిజెపి పలు లోక్‌సభ సీట్లను కోల్పోయింది. అందుకే మోడీ తన ప్రభుత్వం ముందుకు సాగడంలో రైతులకు అగ్ర ప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. తమిళనాడు, మణిపూర్‌తో పాటు పంజాబ్‌లో కూడా బిజెపి తన ఖాతా తెరవలేకపోయింది. కాగా ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) కింద మూడు కోట్ల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం సోమవారం తన తొలి సమావేశంలో ఆమోదించింది.మోడీ 3.0 ప్రభుత్వంలో క్యాబినెట్ తొలి సమావేశం ప్రధాని7, లోక్ కల్యాణ్ మార్గ్ నివాసలో జరిగింది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాల మంత్రులు అందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు. 'అర్హులైన కుటుంబాల సంఖ్య పెరుగుదల వల్ల గృహవసతి అవసరాలు తీర్చేందుకు ఇళ్ల నిర్మాణం కోసం మూడు కోట్ల అదనపు గ్రామీణ, పట్టణ ప్రాంత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయాలని సోమవారం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించడమైంది' అని అధికారులు వెల్లడించారు. కనీస సదుపాయాలతో ఇళ్ల నిర్మాణం కోసం అర్హులైన గ్రామీణ,పట్టణ ప్రాంత కుటుంబాలకు సహాయం అందజేయడానికి కేంద్ర ప్రభుత్వం 2015-16 నుంచి పిఎంఎవైని అమలు చేస్తున్నది. పిఎంఎవై కింద గడచిన పది సంవత్సరాలలో గృహవసతి పథకాల కింద అర్హులైన పేద కుటుంబాల కోసం మొత్తం 4.21 కోట్ల ఇళ్ల నిర్మాణం జరిగింది.మోడీ ప్రభుత్వం 3.0 తొలి కేబినెట్ సమావేశంలో ప్రధాని ఆవాస్ యోజన పథకం అమలుపై పలు నిర్ణయాలను తీసుకున్నారు. ఈ పథకం కింద 3 కోట్ల ఇళ్లను నిర్మించాలని నిర్ణయించారు. ఇలా నిర్మించే కొత్త ఇళ్లకు ఎల్‌పీజీ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్లు వంటి సదుపాయాలను కల్పించనున్నారు. దీంతో బీజేపీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి హామీ నెరవేర్చే దిశగా ప్రధాని మోడీ మంత్రివర్గం నిర్ణయం తీసుకుని మేనిఫెస్టోలోని తొలి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేసినట్లు అయింది.%ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా పదవిని చేపట్టిన నరేంద్ర మోడీ సర్కార్ తొలి కేబినెట్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పలు నిర్ణయాలను తీసుకుంది. బీజేపీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాని ఆవాస్ యోజన పథకం అమలుపై పలు నిర్ణయాలను తీసుకుంది. ఈ పథకం కింద 3 కోట్ల ఇళ్లను నిర్మించాలని మోడీ ప్రభుత్వం 3.0 తొలి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఇలా నిర్మించే కొత్త ఇళ్లకు ఎల్‌పీజీ కనెక్షన్, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్లు వంటి సదుపాయాలను కల్పించనున్నారు. దీంతో బీజేపీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి హామీ నెరవేర్చే దిశగా ప్రధాని మోడీ మంత్రివర్గం నిర్ణయం తీసుకుని మేనిఫెస్టోలోని తొలి హామీని నెరవేర్చింది. అయితే గత 10 సంవత్సరాలలో ప్రధాని ఆవాస్ యోజన పథకంలో సుమారు 4.21 కోట్ల ఇళ్లు నిర్మించబడ్డాయి.పీఎం హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రమాణ స్వీకారం చేసిన కేబినెట్ మంత్రులు పాల్గొన్నారు. పీఎం హౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో అమిత్ షా, సర్బానంద సోనోవాల్, రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్, శివ రాజ్ సింగ్, లాలన్ సింగ్ సహా పెద్ద నేతలు పాల్గొన్నారు. ఈరోజు తెల్లవారుజామున.. మోడీ %ూమీా%కి చేరుకుని.. కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన 17వ విడతలో నిధులను విడుదల చేశారు.

**మోడీ 3.0 ఫస్ట్ క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు**

మోడీ ప్రభుత్వం నిర్మించనున్న 3 కోట్ల కొత్త ఇళ్లలో ఎల్‌పీజీ, విద్యుత్ కనెక్షన్, కుళాయి కనెక్షన్లు కూడా అందుబాటులోకి రానున్నాయి. గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద గత 10 సంవత్సరాలలో అర్హులైన పేద కుటుంబాలకు సుమారు 4.21 కోట్ల ఇళ్లు నిర్మించబడ్డాయి.

మోదీ ప్రభుత్వం 3.0 తొలి కేబినెట్ సమావేశంలో పీఎం ఆవాస్ యోజనకు సంబంధించి నిర్ణయం తీసుకున్నారు. దేశంలో 3 కోట్ల ఇళ్లు నిర్మించాలని మోడీ కేబినెట్ నిర్ణయించింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఇళ్లను నిర్మించనున్నారు.

# నా పాత్రేంటో పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుంది : ఈటల



చేశారు. ఒక్కో రాష్ట్రానికి వేర్వేరు డిమాండ్లు ఉన్నాయి, వాటిని పరిష్కరించాల్సిన అవసరం పార్టీపై ఉంటుందని అన్నారు. ప్రతి సభ్యునికి ఏఏ బాధ్యతలు అప్పగించాలనేది పార్టీ నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. కాగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి ఈటల శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తదితరులు కూడా ఇరువురు కొత్త మంత్రులకు అభినందనలు తెలిపారు. అమిత్ షాతో ఈటల ప్రత్యేకంగా సోమవారం భేటీ అయ్యారు. కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు అమిత్ షాకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కూడా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటలతో పలు అంశాలపై ఈ భేటీలో అమిత్‌షా చర్చించినట్లు తెలుస్తోంది. ఈటలకు తెలంగాణ బిజెపి పగ్గాలు అప్పగిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. తెలంగాణ బిజెపి నుండి కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎనిమిది మంది ఎంపీలతో పార్టీ జాతీయ స్థాయిని పెంచిన కిషన్‌రెడ్డి మళ్లీ క్యాబినెట్ మంత్రిగా నియమితులు కాగా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర సహాయ మంత్రిగా అరంగేట్రం చేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించడం దాదాపు ఖాయమని చెబుతున్న నేపథ్యంలో ఈటల చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.పార్టీ నుంచి అధికారికంగా ఈ రోజో, రేపో ప్రకటన వస్తుందని భావిస్తున్నారు. ఈటలకు రాష్ట్ర బిజెపి పగ్గాలు అప్పగించడం దాదాపు ఖరారైనట్లేనని పార్టీ నుంచి సంకేతాలు వస్తున్నాయి. తాజాగా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పార్టీలో సంస్థాగత మార్పులు అనివార్యమని పేర్కొన్నారు. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను మంత్రివర్గంలోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో మరొకరిని జాతీయ అధ్యక్షుడిగా తీసుకుంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాఖకు కూడా బిజెపి ఛీఫ్ నియామకం జరగబోతుందన్నారు. దీంతో ఈటలకే ఆ పదవి అనేందుకు మరింత ఊతమిచ్చినట్లయ్యింది.

## మొదటిసారి ముస్లింలకు ప్రాతినిధ్యం లేని కేంద్ర క్యాబినెట్



ఢిల్లీ: స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారి ఆదవారం సాంయత్రం ప్రధాని నరేంద్ర మోడీతోపాటు ప్రమాణం చేసిన మంత్రులలో ముస్లిం సమాజం నుంచి ఒక్కరికి కూడా ప్రాతినిధ్యం లభించలేదు. మోడీ క్యాబినెట్‌లో ముస్లిం ఎంపీకి చోటు దక్కకపోవడం ఇదే మొదటిసారి. భారతదేశ 15వ ప్రధానిగా నరేంద్ర మోడీ ఆదివారం మూడవ పర్యాయం బాధ్యతలు చేపట్టారు. వరుసగా మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఘనత దేశ తొలి ప్రధాని జవహర్‌ఆలా నెహ్రూ తర్వాత మోడీకే దక్కింది. అయితే 2019లో మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినపుడు మంత్రిగా ర్యాసభ సభ్యుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ ప్రమాణం చేశారు. ఆయనకు మైనారి వ్యవహారాల శాఖను అప్పగించారు. అయితే 2022లో ఆయన రాజ్యసభ పదవీకాలం ముగిసి తిరిగి ఎన్నిక కాకపోవడంతో ఆ శాఖ ఖాళీగానే ఉండిపోయింది.2014లో మోడీ తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినపుడు మైనారీ వ్యవహారాల మంత్రిగా నజ్మా హెప్తుల్లా ప్రమానం చేశారు. 199లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినపుడు షానవాజ్ హుస్సేన్, ఓమర్ అబ్దుల్లా మంత్రులుగా పనిచేశారు. 1998లో వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో కూడా నఖ్వీ సహాయ మంత్రిగా పనిచేశారు. కాగా..ఇప్పుడు ప్రధాని మోడీతోపాటు ప్రమాణం చేసిన 71 మంది మంత్రులలో 30 మందికి క్యాబినెట్ హోదా, ఐదుగురికి ఇండిపెండెంట్ చార్జీలు, 36 మందికి సహాయ మంత్రులుగా చోటు దక్కింది. అయితే వీరిలో ముస్లిం ఎంపీలు ఒక్కరు కూడా లేకపోవడం విశేషం. అయితే..ప్రభుత్వంలో ముస్లింలకు ప్రాతినిధ్యం లభించనప్పటికీ పార్లమెంట్‌లో మాత్రం పెద్ద సంఖ్యలో ప్రతిపక్షంలో ముస్లిం ఎంపీలు ఉండనున్నారు. ఇండియా కూటమి నుంచి 21 మంది ముస్లిం ఎంపీలతోపాటు ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఒవైసీ, ఇద్దరు ఇండిపెండెంట్ ముస్లిం ఎంపీలు పార్లమెంట్‌లో ప్రతిపక్షంలో కూర్చోనున్నారు.ఇండిపెండెంట్ ఎంపీలలో జమ్మూ కశ్మీరు నుంచి అబ్దుల్ రషీద్ షేక్ లేక ఇంజనీర్ రషీద్, మొహమ్మద్ హనీఫా ఉన్నారు. ఇలా ఉండగా, ఎంపీలు కాకపోయినప్పటికీ ఇద్దరు సిక్కు, క్రైస్తవ ఎంపీలకు మోడీ క్యాబినెట్‌లో చోటు దక్కడం విశేషం. పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీందర్ రాజా సింగ్ చేతిలో ఓటమిపాలైన రవనీత్ సింగ్ బిట్టూకు, మూడు దశాబ్దాలుగా బిజెపినే నమ్ముకున్న జార్జి కురియన్‌కు మోడీ తన క్యాబినెట్‌లో చోటు కల్పించారు. ఖలిస్తానీ ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ మనవడైన బిట్టూగతంలో కాంగ్రెస్‌లో ఉండి ఈ ఏడాదే బిజెపిలో చేరారు.

## సురేష్ గోపీ మంత్రి పదవికి రాజీనామా?



ఢిల్లీ:ఒక్కరోజు క్రితం దక్కిన మంత్రిపదవికి మలయాళ సినీహీరో , బిజెపి ఎంపి సురేష్ గోపీ రాజీనామా చేసినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కేరళలో బిజెపికి రాజకీయ ఉనికిని చాటినందుకు సురేష్ గోపీకి మంత్రి పదవి కట్టబెట్టారు. అయితే ఆయన తిరువనంతపురంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలతో ఆయన మంత్రిపదవికి రాజీనామా చేస్తున్నారని స్పష్టం అయింది. అక్కడి కాంగ్రెస్ కూడా సామాజిక మాధ్యమాలలో ఈ విషయాన్ని ప్రచారం చేసింది. ఇప్పటికీ పలు సినిమాలు ఉన్నాయి కదా?

మరి సహాయ కేంద్ర మంత్రి పదవితో సరిపెట్టుకుంటారా? అని ప్రశ్నించగా సురేష్ గోపీ తాను ఏ పదవి అడగలేదని, తనకు మిగిలిన సినిమాలు ముఖ్యమని, ఎటువంటి జాప్యం లేకుండా కొత్త బాధ్యత నుంచి వైదొలుగుతానని ఆయన చెప్పినట్లు , ఇక రాజీనామాకు సిద్ధమయ్యారని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.తనకు సినిమాలు పూర్తి చేయడం అందులోనే గుర్తింపు మరింతగా తెచ్చుకోవడం ఇష్టం అని, మంత్రి పదవిని కాదంటే త్రిస్సూర్ ప్రజలకు అన్యాయం చేసినట్లు ఏమీ కాదని , పదవిలో ఉన్నదాని కంటే లేకుండా ఎంపిగానే వారికి ఎంతో చేయగలనని కూడా సురేష్ గోపీ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే తాను మోడీ ప్రభుత్వం నుంచి వైదొలుగుతున్నాననే వార్తలను సురేష్ గోపీ వెనువెంటనే ఖండించారు.

మోడీ ప్రభుత్వంలో మంత్రిగా ఉండటం తనకు గర్వకారణం అని, దీనిని తాను కోరుకున్నానని, కొనసాగిస్తానని, మంత్రిమండలిలో కేరళ తరఫున ప్రాతినిధ్యం వహించడం తనకు సిన్మా విజయం కన్నా ఎక్కువ సంతోషకరమన్నారు. కొన్ని వార్తా సంస్థలు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఫేస్‌బుక్ పేజీలో ఆయన మోడీతో కలిసి ఉన్న తన ఫోటోను పొందుపర్చి తన విధేయతనుచాటుకున్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో తాను తామంతా కూడా కేరళ సంక్షేమ సౌభాగ్యాలకు కట్టుబడి ఉంటామని గోపి వ్యాఖ్యానించారు.

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్టస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# నన్ను పట్టించుకున్న నాధుడే లేరా

## - అడ్మిషన్స్ జరుగుతున్నా కానీ నేను కనిపించుట లేదా






**తొలి అక్షరం/కురవి,జూన్10:** కురవి మండల కేంద్రంలో కొన్ని నెలలుగా ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల,కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ కు కనుచూపు మెరలో కూడా నేను (బోర్డ్ పేరు) కనిపించుట లేదా అని నా బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియలేక అక్కడ ఉన్న పరిసర ప్రాంతాలు బాధపడుతూ నిష్ఠూరంగా వెలుబుచ్చుతున్నాయి.ఆ ప్రకృతికి ఎంత మదనపడితే ఆ బాధ ఎవరికి తెలుస్తుంది.నేను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక నాది నేను మదిలో పెట్టుకుని కుంగి కృషించి పోతున్నాను.ఇప్పటికైనా నన్ను (బోర్డు పేరు) గుర్తించి సరైన పదాలను సవరించగలరని నా మనవి అని మా ఉన్నతాధికారులకు ఉపదేశిస్తున్నాను.

# విత్తనాల వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసిన మంజూఖాన్



**తొలి అక్షరం/జూన్10,దంతాలపల్లి:** దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా వచ్చిన మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్ మండలంలోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్, విత్తనాల వ్యాపారులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో వారు విత్తన వ్యాపారులకు విత్తనాల అమ్మకాల్లో పలు సూచనలు చేయడం జరిగింది.ప్రతి రైతుకు రసీదు అందజేసి రైతుల రిజిస్టర్ మైంటైన్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్,దీక్షిత్,శిరీషలు పాల్గొన్నారు.

# తిన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించీన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పట్టభద్రులకు కృతజ్ఞతలు

## - యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల రమేష్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్10:** సిపిఐ సిపిఎం మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం శ్రమించీన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పట్టభద్రులకు తిరుమలాయపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకొన్న నిర్ణయానికి కట్టుబడి ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అడ్డంకులూ ఎన్ని వచ్చీన వాటిని ఎదర్కోనీ తీన్మార్ మల్లన్న గెలుపు పోందారని, తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిరంతరంగా శ్రమీంచిన రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిస్వార్ధపరుడు రామస్వామికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీపీ కోప్పుల అశోక్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్10:** తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కార్మికుడిగా పనిచేసిన రామస్వామి అని మాజీ ఎంపీపీ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల అశోక్ అన్నారు రామస్వామి మరణ వార్త తెలిసిన వెంటనే ఆయన పిండిప్రోలు గ్రామానికి చేరుకొని భౌతికాయం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం సిఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థన కూడికలో ఆయన పాల్గొని రామస్వామి నిరంతరం దేవుని భక్తుడిగా ఉంటూ కాయ కష్టం చేసి కుటుంబాన్ని పోషించాడని అన్నారు ఆయన మరణం దళితులకు తీరని లోటని చెప్పార రామస్వామి మృతదేహాన్ని సందర్శించిన టిఎస్జీవో రాష్ట్ర నాయకులు జమ్మి జైపాల్ సిపిఐ ఎంఎల్ నాయకులు కమ్మకోట నాగేశ్వరరావు పులు గుజ్జు వెంకటస్వామి యడ్లపల్లి నవీన్ బి ఆర్ఎస్ నాయకులు తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు చామకూరి కిరణ్ చామకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# వన్నె తగ్గుతున్న (తెలుగు)మాతృభాష





**తొలి అక్షరం/జూన్10:** విద్యావంతులు మాతృభాష సమస్యను ఎదుర్కొంటే మనం కలలు కంటున్న స్వేచ్ఛా భారతాన్ని సాధించలేమని,అన్ని స్థాయిలలో మాతృభాషను ప్రభుత్వ భాషగా,బోధనా భాషగా కొనసాగించాలని మహాత్ముడు ఆనాడే కోరారు.నేటికీ మహాత్ముడి మనోవ్యధను చిత్రించే పరిస్థితులు ఎందుకున్నాయో అందరూ ఆలోచించాల్సిన విషయమేభారత రాజ్యాంగం (ఆర్టికల్ 350ఏ) కొఠారి కమిషన్ ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరం అని సూచించారు.యునెస్కోతో పాటు అనేక అభివృద్ధి చెందిన దేశాలు కూడా పిల్లలకు మాతృభాషలోనే చదువు చెప్పాలని చెబుతున్నాయి. ఉత్పత్తిలో అత్యున్నత స్థాయి అభివృద్ధి సాధించిన జపాన్ దేశీయ మాధ్యమాన్ని అత్యున్నత స్థాయిలో అమలు చేస్తోంది.భారత ప్రభుత్వం 2010 లో ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్దేశించిన ప్పటికీ ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం.చాలా దేశాలు మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా,మన దేశం మాత్రం ఆంగ్ల భాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం.యువత ఇంగ్లీషు భాషపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో అన్ని రాష్ట్రాల్లో మాతృభాషా మాధ్యమాన్ని బోధించే ప్రభుత్వ పాఠశాలలు మూత పడే పరిస్థితి ఏర్పడింది.తెలుగు వద్దు ఆంగ్లం ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాలలు యువతను, తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.

**మాతృభాషలోనే ఎందుకు బోధించాలి:**
భాష ఒక దేశం యొక్క నాగరికత,సంస్కృతి మరియు ప్రజా జీవితాన్ని ప్రతిబింబిస్తుంది.భాష అనేది భావాన్ని వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా,భావాలు ఏకీకృతం చేయడానికి మరియు భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి సహాయపడుతుంది.మనం తల్లి నుండి మొట్టమొదటగా నేర్చుకునేది,ఎక్కువగా మాట్లాడేదీ,భావోద్వేగ లేదా హృదయాను గత సంబంధం కలిగినదీ,ప్రతిచర్యలో ఉపయోగించేది మాతృభాష.చదువు సమయంలో పిల్లలకు ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు మాతృభాషలో బోధన తప్పనిసరి.విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడంలో మాతృభాష ముఖ్య పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో బోధించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందుతాయి.మాతృభాషలో వ్యక్తీకరించడం, బోధించడం మరియు నేర్చుకోవడం వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయి.వ్యక్తిత్వ వికాసం,కళాపోషణ,సాహిత్య అభినయం, సృజనాత్మకత,తీర్పు మొదలైన వాటిలో మాతృభాష ప్రధాన పాత్ర పోషిస్తుంది.మాతృభాషలో చదువుకోవడం వల్ల ప్రతి పాఠాన్ని కంఠస్థం చేయకుండా సులభంగా అర్థం చేసుకోవచ్చు.అర్థం చేసుకున్న పాఠం మరచిపోలేము.అంతేకాదు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.అవగాహన భావాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తుంది.విద్యార్థి మాతృభాషలో జ్ఞానాన్ని పెంపొందించుకుని స్వీయ రచనకు సిద్ధమవుతాడు.మాతృభాషలో విద్యాబోధన చేస్తే విషయం బాగా అర్థమవుతుంది.ఇంగ్లీషు మీడియంలో అదే చదివే పిల్లలు పాఠంపై పట్టు సాధించ లేరు.ఇంగ్లీషు మీడియంలో చదివిన వారిని,మాతృభాషా మాధ్యమంలో చదివిన వారిని పరిశీలించినప్పుడు మాతృభాషా మాధ్యమంలో చదివే వారికి పాఠ్యాంశాలపై ఎక్కువ అవగాహన ఉంటుంది.

**తెలుగు మాధ్యమానికి ప్రాధాన్యత కొరత:**
ఇప్పటివరకు ఏ పార్టీ అయినా ప్రాథమిక విద్యను ఇంగ్లీష్ మీడియానికి మార్చుతామని,తెలుగుని ఒక సబ్జెక్ట్ గా మాత్రమే ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది అంతే తప్ప ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమంలో ఉంచి ఇంగ్లీష్ ని ఒక సబ్జెక్టుగా ఉంచుతామని ఏ ఒక్క పార్టీ కూడా ఇంతవరకు హామీ ఇవ్వలేదు.తెలుగు మాధ్యమం లో చదువుకు,ఉపాధికి ఏ పార్టీ కూడా హామీలు ఇవ్వకపోవడమే కాదు గత మూడేళ్ల నుంచి అనేక ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంగా మార్చారు.దీంతో పాటు మిగిలిన పాఠశాలలను కూడా మార్చే అవకాశాలు ఉన్నాయి.ఇక నుంచి అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అవుతుందనడంలో సందేహం లేదు.ఇందుకు కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్లమాధ్యమంపై మక్కువ చూపుతున్నారనే ఒక్క కారణం చూపుతూ తెలుగు మాధ్యమాన్ని లేకుండా తీసిపారేస్తున్నారు.అందువల్ల విద్యార్థులకు మాతృభాష పై పట్టు కోల్పోవడమే కాక గురువులు చెప్పే పాఠం లోని సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకుండా పోయింది.ఒకానొక సందర్భంలో మహాత్మాగాంధీ మాతృభాషలో విద్య ఉంటె స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారట.ఇది మాత్రం అక్షర సత్యమే,భాషా చాతుర్యం ఉంటే ఏదైనా సంక్లిష్టమైన విషయాన్ని సులభంగా పరిష్కరించగలము మనం చెప్పదలుచుకున్న ప్రతిదాన్ని క్షణాల్లో వివరించగలము.ఊహాత్మక ఆలోచనకు,ఊహాత్మక శక్తికి,సృజనాత్మకతకు మూలం మాతృభాష.

**మాతృభాషను విస్మరిస్తున్నారు:**
మాతృభాషను విస్మరించి పర భాషకు పట్టం ఎందుకు కడుతున్నారంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పర భాషలోనే దొరుకుతున్నాయి కాబట్టి అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు.మాతృభాషలో ప్రాథమిక విద్య లేనందున విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యం కోల్పోతున్నారు.ఆంగ్ల మాధ్యమం వల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అంతేకాకుండా ఆంగ్లమాధ్య మంలో చదివిన విద్యార్థులు తెలుగు మాట్లాడితే అందులో చాలావరకు తప్పులు ఉంటున్నాయి.అంటే వారు కనీసం మాట్లాడటానికి కూడా విముఖత చూపుతున్నారు.రాబోవు రోజుల్లో తెలుగు మాట్లాడేవారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది.ఆంగ్ల మాధ్యమానికి ఉన్నంతగా ప్రోత్సాహకాలు తెలుగు మాధ్యమానికి లేకపోవడంతో ప్రజలు కూడా తమ పిల్లలు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని మార్పు కోరుకుంటున్నారు.

**ఇతర దేశాల్లో విద్యా విధానం ఎలా ఉందో చూద్దాం:**
అభివృద్ధి చెందిన దేశాలన్నీ మాతృభాషకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు.అక్కడి విద్యా విధానం విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంది కాబట్టి వారు ఎక్కువ ఒత్తిడికి గురికాకుండా విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేస్తున్నారు.

**జపాన్:** జపాన్‌లో విద్యార్థులకు పాఠాలే కాకుండా ఇతరులతో ఎలా ప్రవర్తించాలి? కొన్ని విషయాల్లో కఠినంగా ఉండటం ఎలా? స్వీయ నియంత్రణ ఎలా ఉండాలి? ఈ సబ్జెక్టులను ప్రాథమిక మాధ్యమం లోనే విద్యార్థులకు బోధిస్తారు.పది సంవత్సరాల వరకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా చిన్న చిన్న పరీక్షలతోనే విద్యార్థులకు బోధిస్తున్నారు.పరిశుభ్రత ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా భావించి ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే కాకుండా వారితో పాటు పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.భవిష్యత్తులో వారికి ఉపయోగ పడే జపనీస్ కాలిగ్రఫీ మరియు సాహిత్యం కూడా నేర్పిస్తారు.

**ఫ్రాన్స్:** ఆరేళ్లలోపు పిల్లలందరిని తప్పనిసరిగా పాఠశాలకు పంపాలి.ఇక్కడ పాఠశాలలు వారానికి నాలుగున్నర రోజులు మాత్రమే పనిచేస్తాయి.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా ప్రతిభ తక్కువగా ఉన్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి వారిపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు.మన దేశంలో 10వ తరగతి పరీక్ష లాగా ఇక్కడ కూడా బ్యాకలారియాట్ పరీక్ష రాయాల్సి ఉంటుంది.ఈ పరీక్షలో ఉత్తీర్ణులైతేనే సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తయినట్లు. బ్యాకలారియాట్ అనేది యూ ఎస్ హైస్కూల్ డిప్లొమా కి సమానం.

**సింగపూర్:** ఇక్కడ పాఠశాల విద్య మూడు భాగాలు.తొలి ఆరేళ్లు ప్రైమరీ,నాలుగేళ్లు సెకండరీ,ఆ తర్వాత మూడేళ్లు పోస్ట్-సెకండరీ విద్యను అభ్యసించాల్సి ఉంటుంది.ప్రైమరీ విద్య నాలుగేళ్లు పూర్తికాగానే పాఠశాలలే సొంతంగా పరీక్ష నిర్వహిస్తారు.వీటిలో విద్యార్థులు ఏ సబ్జెక్ట్ లో రాణించగలుతున్నారో గుర్తించి,ఆ తర్వాత రెండేళ్ల చదువును కొనసాగిస్తారు.

**ప్రభుత్వ పాఠశాలలు మూత బడటానికి కారణం:** తెలంగాణలో ప్రభుత్వ బడులు మూసివేయడం బాధాకరమైన విషయం.అందుకు కారణం బడుల్లో పిల్లలు లేకపోవడం వల్లే మూసివేస్తున్నామని ప్రభుత్వం చెబుతుంటే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలో టీచర్స్ కొరత వల్లే పిల్లలను పంపలేక పోతున్నామని చెబుతున్నారు. కానీ ఆయా ప్రభుత్వ బడుల్లో పిల్లలు చేరకపోవడానికి, తల్లిదండ్రులు చేర్పించక పోవడానికి గల అసలు కారణాలను తెలుసుకోవడానికి అధికారికంగా, శాస్త్రీయంగా ఒక్క ప్రయత్నం కూడా జరగలేదు. కేవలం ఉపాధ్యాయులనే నిందిస్తున్నారనే విష ప్రచారం జోరుగా సాగుతోంది. పిల్లలను తెలుగు మీడియం చదివిస్తే రాబోవు రోజుల్లో సరైన ఉద్యోగ అవకాశాలు ఉండవేమో అనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం చదువు కొరకు ఊరి బడిని వదిలి,కిక్కిరిసిన బస్సుల్లో తమ పిల్లలను పేరెంట్స్ దూర ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు బడులకు పంపడానికి అనేక కారణాలు ఉన్నాయి.ఆంగ్ల మాధ్యమ బోధన అందులో మొదటిది. కాగా సర్కారు బడుల్లో ముఖ్యంగా ప్రైమరీ స్థాయిలో ఒకటి లేదా రెండు గదుల్లో అన్ని తరగతులు ఒకరు లేదా ఇద్దరు టీచర్లు నిర్వహించాల్సి రావడం మరొక ప్రధాన కారణం. ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా,ఉపాధ్యాయుల కొరత నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు భాషను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే...

**- వ్యాసకర్త కోట దామోదర్**

# పలు పార్టీలను వీడి బీజేపీలోకి భారీగా చేరిన యువనాయకులు

## - ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటా - డా.గోగుల రాణా ప్రతాపరెడ్డి

**తొలి అక్షరం/చెన్నారావుపేట (నర్సంపేట), జూన్10:** నియోజకవర్గం లోని చేరికల కార్యక్రమాన్ని నియోజక వర్గకన్వీనర్ వడ్డే పల్లి నర్సింహా రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెన్నారావుపేట మండలంలోని ఖల్ నాయక్ తండా నుండి వివిధ పార్టీల కు చెందిన యువకులను బీజేపీ జిల్లా నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.బీజేపీ పార్టీలోకి ఖల్ నాయక్ తండా కి చెందిన గుగులోతు హరిచంద్ర ప్రసాద్,బానోతు రాజకుమార్,గుగులోతు సాగర్,బానోతు మహేందర్,ఆంగోతు కళ్యాణ్, జాటోతు రాజకుమార్,జాటో హేమంత్,గుగులోతు అనిల్, గుగులోతు నగేష్,గుబులోతు అంజి,బానోతు దేవేందర్, బానోతు తరుణ్,బానోతు వీరు,బానోతు నరేష్, లకావత్ తరుణ్,ధారావత్ సంతోష్,గుగులోతు రాకేష్, బానోతు నవీన్,కుర్ర అనిల్ తదితరులు పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. భారత దేశంలో అత్యధికంగాఉన్నయువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు.యువతకు ప్రోత్సాహం ఇస్తూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు.యువతకు కూడా రాజకీయాల్లో ఎన్నో అవకాశాలు ఉంటాయని కావున యువత కూడా రాజకీయాల్లో చేరాలని పిలుపు నిచ్చారు.ఇంకా ముందు ముందు చేరే యువతకు కూడా అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి,చెన్నారావుపేట మండల కన్వీనర్గా మెరుప్పుల శేఖర్,చెన్నారావుపేట మండలనాయకులు దుంకదు వ్వరంజిత్, ఎర్రరాజు, బక్కతట్ల రవీందర్,మురహరి విజయ్ చెన్నారావుపేట మండల యువ మోర్చా అధ్యక్షులు కొనుకటి నవీన్ రెడ్డి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని మంత్రిని వేడుకున్న దంపతులు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్10:** ఇటీవల కురిసిన వర్షాలకు గాలి దుమారానికి ఇల్లు కోల్పోయిన సంఘటన వేదుళ్ల చెరువు గ్రామం లో చోటుచేసుకుంది బాధితుడు ఆదివారం ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వేదుళ్ల చెరువు గ్రామానికి రావడం తో ఇల్లు పూర్తిగా కోల్పోయిన చామకూరి వెంకన్న భారతమ్మ దంపతులు ఇల్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేనందున రేకుల షెడ్డు వేసుకొని భార్య భర్తలు కూలి నాలి పని చేసుకుని జీవిస్తుండగా ఇటీవల కురిసిన వర్షానికి గాలి దుమారానికి ఉన్న రేకుల ఇల్లు కూలిపోవడంతో ఉండటానికి ఇల్లు లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇప్పించాలని వారు మంత్రిని వేడుకున్నారు.

# పైసలిస్తరా..ఇయ్యరా?

- ఆశచూపి దళిత బంధు వసూళ్లు - వడ్డీలకు తెచ్చి ముట్టజెప్పిన బాధితులు
- సొంత నేతలే మోసం - లబోదిబోమంటున్న లబ్దిదారులు - డబ్బు తిరిగివ్వాలంటూ డిమాండ్







**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్10:** పేదలను ఆదుకోవాలని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు బంధు స్కీంలు రాబంధుల పాలయ్యాయి. పథకాలు రావడం పక్కన పెడితే అసలుకే ఎసరొచ్చిన పరిస్థితి మండలంలోని పలు గ్రామాలలో చోటుచేసుకుంది. నర్సింహులపేట మండలంలోని ఓ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఏకంగా పథకాల ఆశచూపీ, లబ్ధిదారులు నుండి ముందుగానే దళిత బంధు వసూళ్లు చేసినట్లు తెలుస్తుంది.గృహలక్ష్మి, ఇతర పథకాలకు ఆశపడిన అర్హులైన పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేసింది. తామొకటి తలిస్తే దైవమొకటి తలచిందన్నట్లు పథకాల మంజూరు కోసం అప్పులు తెచ్చి నాయకులకు ఇచ్చిన డబ్బుసైతం రాకపోవడంతో, పేదలను మరింత కుంగదీస్తోంది. ఆయనతో పాటు మరికొంత మంది ప్రజాప్రతినిధులు ఈ బందులో భాగస్వాములైనట్టు తెలుస్తుంది. సొంత నేతలే మోసం చేయడంతో అటు కక్కలేక ఇటు మింగలేక, ఏమీ పాలుపోని దైన్యస్థితిలో ఉండిపోయారు. మరోపక్క తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతుండడంతో కొందరు నిలదీసేందుకు, మరికొందరు సిద్ధం అవుతున్నారు.నర్సింహులపేట మండలంలోని పలు గ్రామాలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మీ పథకాల బాధితులు తాము ఇచ్చిన డబ్బు వాపసు ఇవ్వాలని తమదైన శైలిలో ఒక్కో మార్గంలో తీసుకున్న వారిపై లబ్ధిదారులు ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ఇస్తారో లేదో చూడాలి మరి.

## వృద్ధాశ్రమంలో బ్రెడ్ పండ్లు పంపిణీ



**తొలి అక్షరం/పినపాక,జూన్10:** ప్రముఖ వ్యాపారవేత్త, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్, దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు దోస పాటి శ్వరరావు పుట్టినరోజు సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలో గల అరీఫా రోశ్ని వృద్ధుల ఆశ్రమంలో సోమవారం వృద్ధులకు బ్రెడ్, పండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుసుకున్నారు. నీకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు.

## బాలాజీ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఎం సి డిప్యూటీ మేజర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

- ఎన్ఎంసి గౌరవ డిప్యూటీ మేజర్ ధనరాజ్ యాదవ్ - ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగారాయ ప్రసాద్



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్10:** కేసముద్రం మండలంలోని చంద్రు తండా గ్రామానికి చెందిన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గౌరవ కార్పొరేటర్ వాంకుడోత్ బాలాజీ నాయక్ తండ్రి నివాళులు అర్పించిన ఎన్ ఎం సి గౌరవ డిప్యూటీ మేజర్ ధనరాజ్ యాదవ్, ఎన్ ఎం సి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, బి ఆర్ఎస్ సీనియర్ చంద్రగిరి సతీష్, వరి కుప్పల దశరథ్, విద్యాసాగర్, భాష, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నామే మేలు



పెరుగు ప్రపంచమంతటా బాగా ప్రాచుర్యంలో ఉన్న ఆహార పదార్థం. ఎన్నో పోషకాలను కలిగిన పెరుగు శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. పొట్ట ఆరోగ్యానికి కూడా సహకరించే పెరుగును ఎప్పుడంటే అప్పుడు తినకూడదు. దీనికీ ఓ సమయం అంటూ ఉంది. పెరుగులో ప్రొటీన్లు ఎక్కువగా, కార్బొహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్ కొద్ది పరిమాణంలో ఉంటాయి. శరీరంలో వివిధ అవయవాలు సవ్యంగా పనిచేయడానికి ఇవి దోహద పడతాయి. పెరుగు తినడానికి మధ్యాహ్న సమయం అదీ భోజనం తర్వాత అనువైనది. తిన్న తర్వాత పెరుగు తీసుకోవడం వల్ల అరుగుదల సాఫీగా జరిగిపోతుంది. శరీరానికి మరింత శక్తి లభిస్తుంది.పెరుగులో ఉండే ప్రొబయోటిక్స్ పొట్టలో మంచి బ్యాక్టీరియాను సమతూకంలో ఉంచుతాయి. పొట్ట ఆరోగ్యానికి మేలుచేస్తాయి.ఇక రాత్రిళ్లు పెరుగు తినకూడదు. ఇదినిద్రకు చేటుచేస్తుంది. పొట్టలో సమస్యలకు కారణమవుతుంది.

## బీసీ బాలుర వసతి గృహంలో దరఖాస్తులకు ఆహ్వానం

- బిసి బాలుర వసతిగృహం వార్డెన్ గుమ్మడి వెంకటేశ్వర్లు



**తొలిఅక్షరం/పినపాక,జూన్10:** 2024-2025 విద్యా సంవత్సరానికిగా పినపాక మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతిగృహం నందు చేరుటకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల బిసి బాలుర వసతి గృహం వార్డెన్ గుమ్మడి వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహం నుండి కనీసం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న విద్యార్థులు వసతి గృహంలో దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బాలురు మూడవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వసతి గృహంలో ప్రవేశం కొరకు నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, విద్యార్థి ఆధార్ కార్డు తో పినపాక వసతిగృహంలో సంప్రదించాలని తెలిపారు.

## పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య






'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హోమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు ' పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

**విదేశాల నుంచి తిరిగొచ్చి..**ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. 'హనుమంతునితో సాహసయాత్ర-ఒక దీపావళి కథ' పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

**ఆకర్షించే రంగుల్లో...**పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. 'మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను' అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

**విదేశాల నుంచీ ఆర్డర్లు..** పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతోపాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

## పుల్లూరి గోపయ్య కుటుంబానికి అండగా నిలిచిన ఆర్మీ రవి

- ఆపదలో పెద్దకొడుకుల తోడుగా ఉండు : గోపయ్య కుటుంబ సభ్యులు





**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్10:** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుద్దవాగు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ముజాహిత్ పురంలో పుల్లూరి గోపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఆర్మీ రవి దహన సంస్కారాలకు తన వంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అలాగే దశదినకర్మకు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోపయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సమయంలో ఆర్మీ రవి పెద్ద కొడుకుల మమ్ముల ఆదుకున్నాడు. ఆర్మీ రవి చిన్న వయసులోనే మా గ్రామంలోని అందరికీ అన్ని విధాల చేదోడువాదోడుగా ఉంటున్నందుకు మాకెంతో ధైర్యాన్ని వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ బాణోత్ మోహన్ వీరయ, ప్రశాంత్, లక్షమయ్య, ప్రభాకర్,వినోద్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి నీ దర్శించిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్యం





**తొలి అక్షరం/పినపాక,జూన్10:**పినపాక మండల కేంద్రంలో ఈ నెల 2 వ తారీఖు బొడ్రాయి మహోత్సవనికి 10 వేల రూపాయలు విరాళం అందజేసి ఆరోజు రాలేకపోవడం తో నేడు గ్రామానికి విచ్చేసి గ్రామ దేవతని దర్శించినారు.దఈ కార్యక్రమంలో సూర్యన్న టీమ్ చందా వరప్రసాద్, కట్టాం సాయి రాఘవ,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో -కన్వీనర్ అచ్చ నవీన్ పినపాక గ్రామస్తులు సర్పంచ్ గోగ్గల నాగేశ్వరావు,రెబ్బల వీరమోహన్,బోడ తిరుపతి,కొంపెల్లి నాగేష్,మేడి వేణు, కోడిరెక్కల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అధిక వేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ



**తొలి అక్షరం /పినపాక,జూన్10:** పినపాక మండలం సీతారాంపురం గ్రామ శివారులో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వద్ద సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా ఈ ఘటనలో ద్విచక్రంపై ఉన్న వారికి గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు వారిని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఏడూళ్ళ బయ్యారం సీఐ కరుణాకర్, ఎస్ఐ వెంకటప్పయ్య ఘటనాస్థలానికి చేరుకుని లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. మణుగూరు - ఏటూరు నాగారం ప్రధాన రహదారిపై ఇసుక లారీలు, బొగ్గు లారీల వలన అనేక ప్రమాదాలు తరచూ జరుగుతూ ఉండటంతో ఈ రహదారిపై ప్రయాణం చేసే వాహనదారులు ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకుని తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని భారీ వాహనాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం ,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను ముమ్మరంగా నిర్వహిస్తూ ఇసుక లారీల వేగంపై పర్యవేక్షిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుందని వాహనదారులు కోరుకుంటున్నారు.

# త్రిష ఇదైనా ఓకే చేస్తుందా..?



చెన్నై చంద్రం త్రిష కృష్ణన్ కెరీర్ మళ్లీ ఊపందుకుంది. 20 ఏళ్లుగా సౌత్ సినీ ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న త్రిష రీసెంట్ గా వచ్చిన పొన్నియిన్ సెల్వన్ సినిమాలో కూడా తన మార్క్ చూపించింది. ఇక ఆ సినిమా తర్వాత దళపతి విజయ్ సినిమాలో కూడా ఛాన్స్ దక్కించుకుందని తెలుస్తుంది. కోలీవుడ్ లో త్రిష వరుస సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. అయితే అమ్మడు తెలుగు సినిమా అవకాశాలు వచ్చినా పెద్దగా ఆసక్తి చూపట్లేదట. స్టార్ సినిమాల నుంచి యంగ్ హీరోల సినిమాల దాకా త్రిష ని అడగడం ఆమె సారీ చెప్పడం రిపీట్ అవుతుంది. ఇదిలా ఉంటే మాస్ మహరాజ్ రవితేజ హీరోగా జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ కెవి ఒక సినిమా ప్లానింగ్ లో ఉంది. దిల్ రాజు ఈ క్రేజీ కాంబో సెట్ చేసినట్టు తెలుస్తుంది. జాతిరత్నాలు సినిమాతో తనకంటూ ఒక మార్క్ సెట్ చేసుకున్న అనుదీప్ ఆ తర్వాత శివ కార్తికేయన్ తో ప్రిన్స్ సినిమా చేశాడు. ఆ సినిమా మాత్రం ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. ఇక రవితేజ తో కూడా మరోసారి ఒక మంచి కామెడీ ఎంటర్టైనర్ చేయాలని ఫిక్స్ అయ్యాడట అనుదీప్. ఈ సినిమాలో హీరోయిన్ గా త్రిషని తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. ఆల్రెడీ రవితేజతో కృష్ణ సినిమా చేసింది త్రిష. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మళ్లీ ఆ కాంబో రిపీట్ చేయాలని చూస్తున్నారు. అయితే త్రిష తెలుగు సినిమాలు చేసేందుకు ఆసక్తి చూపట్లేదు. మరి రవితేజ సినిమా అయినా ఓకే చేస్తుందా లేదా అన్నది త్వరలో తెలుస్తుంది. రవితేజ సినిమా అందులోనూ అనుదీప్ కెవి సినిమా కాబట్టి హీరోయిన్ పాత్రకు కూడా ప్రాధాన్యత ఉంటుంది. కథలో భాగమయ్యేలా కథానాయిక పాత్ర ఉంటే తప్పకుండా ఈ సినిమాకు త్రిష గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఈ సినిమాలో త్రిష చేయడం కుదరకపోతే మాత్రం తమన్నాని తీసుకోవాలని అనుకుంటున్నారట.

# నడుము అందాలతో మాయ చేస్తోన్న కృతి



కస్టడీ మూవీతో తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చిన అందాల భామ కృతి శెట్టికి ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ఎంత చెప్పిన తక్కువే అవుతుంది. ఉప్పెన సినిమాతోనే ఈ అమ్మడు కుర్రాళ్ళ మతి పోగొట్టే కలల రాకుమారిగా మారిపోయింది. దీంతో ఒక్కసారిగా ఇన్ స్టాగ్రామ్ లో అమ్మడుకి ఫాలోయింగ్ కూడా పెరిగిపోయింది. ప్రస్తుతం కృతి శెట్టికి ఇన్ స్టాగ్రామ్ లో 5.5 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ఈ కారణంగా ఆమె సోషల్ మీడియాలో ఎలాంటి ఫోటో షేర్ చేసిన అది క్షణాల్లో వైరల్ అయిపోతుంది. కృతి శెట్టి అభిమానులు అయితే ఆమెని తమ ఏంజెల్ లా చూస్తారు. ఇలాంటి ఆదరణ అతి కొద్ది మంది హీరోయిన్స్ కి మాత్రమే దొరుకుతుంది. ఈ బ్యూటీ కెరియర్ ఆరంభంలో వరుసగా హ్యాట్రిక్ హిట్స్ కొట్టింది. తరువాత కథల ఎంపికలో లోపల కారణంగా వరుస మూడు ఫ్లాప్ లు ఖాతాలో వేసుకుంది. తాజాగా నాగ చైతన్యతో చేసిన కస్టడీ మూవీకి కూడా నెగిటివ్ టాక్ వస్తోంది. కెరియర్ పరంగా కస్టడీ మూవీ తనకి హెల్ప్ అవుతుందని కృతి శెట్టి భావించింది. ఈ మూవీ ప్రమోషన్స్ లో గట్టిగా పాల్గొని అన్ని విషయాలని షేర్చేసుకుంది. అలాగే ప్రమోషన్స్ ఈవెంట్స్ లో కలర్ పుల్ కాస్ట్యూమ్స్ తో అందరిని మెస్మరైజ్ చేసింది.

ట్రెడిషనల్ లుక్ లోనే దర్శనం ఇచ్చిన అందాల ప్రదర్శన చేస్తూ వీక్షకులకి నేత్రానందం అందించింది. తాజాగా ఈ అమ్మడు కస్టడీ ప్రమోషన్స్ సందర్భంగా ధరించిన కాస్ట్యూమ్స్ తో ట్రెడిషనల్ స్టైల్ లోనే ఉండే నడుము అందాలు కనిపించే విధంగా హాట్ ఫోటోలని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. పది గంటల్లో ఏకంగా 4.96 లక్షల మందికి పైగా ఈ ఫోటోలని లైక్ చేయడం విశేషం. ఈ ఫోటోలలో కృతి శెట్టి స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకొని వెడ్డింగ్ కాస్ట్యూమ్స్ లో మెస్మరైజ్ చేస్తోంది. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. అతిలోక సుందరిలాంటి అందంతో మెరిసిపోతోన్న కృతి శెట్టిని కరెక్ట్ గా వాడుకుంటే ఆమెలో బెస్ట్ యాక్టర్ బయటకోస్తుందని అభిమానులు అంచనా వేస్తున్నారు. కథల ఎంపిక విషయంలో కాస్త కేర్ తీసుకొని ముందుకి వెళ్లాలని కోరుకుంటున్నారు.

# కాజల్ అగర్వాల్.. ఆకలి తీర్చుకునేలా..




కాజల్ అగర్వాల్ పెళ్లికి ముందు వరకు రెగ్యులర్ హీరోయిన్ గా వరుస సినిమాలతో బిజీగా కనిపికచేది. కానీ. పెళ్లి అనంతరం ఆమె ఒక్కసారిగా యూ టర్న్ తీసుకుంది. ఇప్పుడు ఆదాయంతో సంబంధం లేదు కాబట్టి.. ఇక నటిగా మరింత ఆకలి తీర్చుకునేలా కథలను సెర్చ్ చేస్తోంది. ఇప్పటివరకు పెద్ద సినిమాల్లో ఆమె హీరోయిన్ గా వావ్ అనే రేంజ్ లో హైలెట్ కాలేదు. కాబట్టి లేడి ఓరియెంటెడ్ సినిమాల్లో నటనకు స్కోప్ ఉన్న పవర్ఫుల్ కథలను సెలెక్ట్ చేసుకోవాలని అనుకుంటోంది. స్టార్ హీరో కొడుక్కి వార్నింగ్!! కొడుకు పుట్టిన అనంతరం ఆమె గ్లామరస్ ఆఫర్స్ వైపు పెద్దగా ఇంట్రెస్ట్ చూపడం లేదు.

ఇక పవర్ఫుల్ లేడి ఓరియెంటెడ్ ఆఫర్స్ వస్తే ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఇక ఆమె ప్రధాన పాత్రలో నటించిన 'సత్యభామ' గత వారం విడుదలైంది. కానీ, రెండవ భాగంలో ఉన్న కన్ఫ్యూజింగ్ సీన్ల వల్ల ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయింది. ఈ సినిమా డీసెంట్ కలెక్షన్స్ అందుకుంది. ఇక కాజల్ కూడా ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలతో అదృష్టాన్ని పరీక్షించిన హీరోయిన్ల జాబితాలో చేరిపోయింది. స్టార్ట్ చేసిన రామ్ విద్యాబాలన్, నయనతార వంటి హీరోయిన్లు తమ ఫీమేల్ సెంట్రిక్ చిత్రాలతో భారీ విజయాలు సాధించినప్పటికీ, ఇటీవల సమంత, కీర్తి సురేష్ వంటి స్టార్ హీరోయిన్లు తీసుకున్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆడకపోయాయి. ఉదాహరణకు, సమంత 'యశోద', కీర్తి సురేష్ 'గుడ్ లక్ సఖి' వంటి సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. ఈ హీరోయిన్లు 'ఓ బేబీ', 'మహానటి' వంటి విజయవంతమైన సినిమాలు చేసినప్పటికీ, ఆ చిత్రాల విజయానికి దర్శకులే ప్రధాన కారణం అని చెప్పాలి. ఈ సినిమాల కోసం హీరోయిన్లను చాలా ప్రమోట్ చేసినప్పటికీ, వారి సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు.

ఇప్పుడు కాజల్ అగర్వాల్ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, చందిని చౌదరి, పాయల్ రాజ్‌పుత్, అనసూయ వంటి చాలా హీరోయిన్లు మరియు క్యారెక్టర్ ఆర్టిస్టులు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో అదృష్టాన్ని పరీక్షిస్తున్నారు. కానీ మంగళవారం వంటి విభిన్నమైన కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమాలను మినహాయిస్తే, వేరే చిత్రాలు పెద్దగా బాక్సాఫీస్ వద్ద పనిచేయడం లేదు. ఇలాంటి చిత్రాలు ఎప్పుడు విజయం సాధిస్తాయనే దానిపై సినీ వర్గాల్లో చాలా చర్చ జరుగుతోంది. ప్రముఖ హీరోయిన్లు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలను ఎంచుకోవాలి అంటే కాన్సెప్ట్ చాలా డిఫరెంట్ గా ఉండాలి. ఫీమేల్ సెంట్రిక్ సినిమాల విజయానికి కేవలం స్టార్ పవర్ మాత్రమే కాదు, బలమైన కథ, మంచి దర్శకత్వం కూడా అవసరం. ఈ నేపథ్యంలో, ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు కమర్షియల్ గా పెద్ద విజయం సాధిస్తేనే రాబోయే రోజుల్లో హీరోయిన్స్ కు అవకాశాలు పెరుగుతాయి. మరి కాజల్ అలాగే మిగతా నటీమణులు ఎలాంటి అడుగులు వేస్తారో చూడాలి.

# శర్వా మనమే.. 3రోజుల్లో ఎంత వసూలు చేసిందంటే?




టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ తనకంటూ స్పెషల్ ఇమేజ్ సంపాదించుకుని దూసుకుపోతున్న విషయం తెలిసిందే. మూవీ రిజల్ట్ తో ఏమాత్రం సంబంధం లేకుండా చిత్రాలు చేసే శర్వా.. రెండేళ్ల గ్యాప్ తర్వాత మనమేతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య థియేటర్లో విడుదలయ్యింది. ఇప్పుడు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. భారీ బడ్జెట్ తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ రూపొందించిన ఈ చిత్రంలో బ్యూటిఫుల్ కృతి శెట్టి ఫిమేల్ లీడ్ రోల్ పోషించింది. స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ మూవీలో మొత్తంగా 16 పాటలు ఉండడం విశేషం. జూన్ 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన మనమే సినిమా.. పాజిటివ్ టాక్ తో మంచి వసూళ్లు రాబడుతోంది. స్టార్ హీరో కొడుక్కి వార్నింగ్!! ఫస్ట్ డే కన్నా సెకండ్ డే ఎక్కువ వసూళ్లు రాబట్టిన ఈ మూవీ.. ఇప్పుడు మూడో రోజు రెండో రోజు కన్నా ఎక్కువ వసూళ్లు సాధించింది. తాజాగా మేకర్స్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో అనౌన్స్ చేశారు. దాంతో పాటు మూడు రోజుల బాక్సాఫీస్ లెక్కలను ప్రకటించారు. వరల్డ్ వైడ్ గా మూడు రోజులకు గాను మనమే చిత్రం రూ. 13.87 కోట్లు వసూలు చేసినట్లు వెల్లడించారు. సమ్మర్ బ్లాక్ బస్టర్ ను అస్సలు మిస్ కావొద్దని ట్వీట్ చేశారు. దీన్ని బట్టి చూస్తే.. మనమే చిత్రం పాజిటివ్ టాక్ తో మంచి వసూళ్లు రాబడుతున్నట్లు అర్థమవుతుంది. ఇదే టాక్ కంటిన్యూ అయితే.. త్వరలోనే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ టార్గెట్ కంప్లీట్ చేసుకుంటుందని సినీ పండితులు అంచనా వేస్తున్నారు. వీకెండ్ కు ఫ్యామిలీ ఆడియెన్స్.. థియేటర్లకు బాగా వచ్చినట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా శర్వానంద్, కృతి శెట్టికి మంచి హిట్ దక్కేలా కనిపిస్తుందని అంటున్నారు. మూవీలో కూడా ఇద్దరూ యాక్టింగ్ ఇరగదీశారని ప్రశంసిస్తున్నారు. మరోవైపు, మూవీ రిలీజ్ అయ్యాక కూడా మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. హైదరాబాద్ లోని అనేక థియేటర్లకు వెళ్లి డైరెక్ట్ గా ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ తెలుసుకుంటున్నారు హీరో శర్వానంద్. సెల్ఫీ వీడియోస్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. మేకర్స్ కూడా వాటిని షేర్ చేస్తున్నారు. సినిమాలోని స్పెషల్ సీన్స్ ను కూడా పోస్ట్ చేసి ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. మరి థియేట్రికల్ రన్ లో మనమే మూవీ ఎంత వసూళ్లు సాధిస్తుందో వేచి చూడాలి.

# ఓవైపు సూర్యుని తాపం.. మరో వైపు రత్తాలు విరహం..!



ఎంతటివారైనా చూపు తిప్పుకోలేని అందం రాయ్ లక్ష్మీ. తెలుగులో కాంచనమాల కేబుల్ టీవీ సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమాలో ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోయారు. కానీ ఆ సినిమా ఫలితం అనుకున్నట్లుగా రాకపోవడంతో ఆమెకు తెలుగులో అవకాశాలు ఎక్కువగా రాలేదు. ఆతర్వాత రాఘవ లారెన్స్ కంచనలో మెరిసింది. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. దీంతో తెలుగులో కాకపోయినా దక్షిణాదిన చాలా సినిమాల్లో ఆమె అలరించారు. ఇక హీరోయిన్ గా పెద్దగా అవకాశాలు రాకపోవడంతో మధ్యలో ఐటెం సాంగ్స్ లోనూ మెరిశారు. చిరంజీవి పవన్ కళ్యాణ్ వంటి స్టార్ హీరోలతో ఆమె ఐటెం సాంగ్స్ లో ఆడిపాడారు. వాటిలో రత్తాలు సాంగ్ బాగా ఫేమస్ అయ్యింది. అప్పటి నుంచి ఆమెను అభిమానులు ముద్దుగా రత్తాలు అనికూడా పిలుస్తూ ఉంటారు. బాలీవుడ్ లోనూ ఆమె అదరగొట్టారు. అందాల ఆరబోత విషయంలో ఏ మాత్రం అభ్యంతరం చెప్పదు. బికినీల్లోనూ దర్శనమిస్తూ ఉంటుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఆమె షేర్ ఫోటోలకు కుర్రాళ్లకు పిచ్చెక్కిపోతూ ఉంటుంది. ఎక్కవగా క్లీవేజ్ షో ఉన్న ఫోటోలనే ఆమె షేర్ చేస్తూ ఉంటారు. అందుకే ఆమెకు ఇన్ స్ట్రాగ్రామ్ లో ఫ్యాన్స్ కూడా ఎక్కువే. ఆమెకు కేవలం ఇన్ స్టాలో 7.2 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె షేర్ చేసే ఫోటోలకు లైకుల వర్షం కామెంట్ల వరద కురుస్తూనే ఉంటుంది. తాజాగా ఆమె బికినీలో ఉన్న ఓ ఫోటోని షేర్ చేశారు. బ్లూ కలర్ బికినీ లో ఆమె అందం రెట్టింపు అయ్యింది. కళ్లకు గాగుల్స్ పెట్టి స్టైలిష్ లుక్ ఇచ్చారు. స్విమ్మింగ్ పూల్ పక్కన ఈ ఫోటో దిగడం విశేషం. క్లీవేజ్ సొగసులు కనపడేలా బికినీ వేసి ఊరిస్తోంది. ఇక ఆమె ఫోటో చూసి తట్టుకోవడం మా వల్ల కాదంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.